
26-02-2025
బుధవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 161 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి


# ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ




**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:**

బయో ఏషియా సమ్మిట్ హైదరాబాద్‌ను ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని, హెల్త్ కేర్ రంగం భవిష్యత్తును నిర్దేశిస్తుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా దేశ విదేశాలను బయో ఏషియా ఆకర్షిస్తుందన్నారు. బయో ఏషియా 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలో దిగ్గజన ఫార్మా కంపెనీలు, హెల్త్‌కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు హైదరాబాద్‌కు వస్తున్నాయి. ఇక్కడి నుంచి పని చేస్తున్నాయి. కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇప్పటివరకూ ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నాం. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఇంజనీర్ల సమూహాన్నీ తయారు చేశాం. మొదటి నుంచి పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాల నే దార్శనికతతో మా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. తాము ఇంతకాలం ఉన్నత విద్యపై దృష్టి పెట్టామన్నారు. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఆయా రంగాల్లో నిపుణులు, ఇంజనీర్ల సమూహాన్నీ తయారు చేశామన్నారు. అందుకు తగ్గట్టుగానే జీనోమ్ వ్యాలీని

...మిగతాది 2 లో




### రుద్రాభిషేకం

వేదాలలోనుండి ప్రత్యేకమైన మంత్రాలను రుద్ర సూక్తంగా పండితులచే పఠించబడుతుంది. దీనిని శివలింగానికి ప్రాతఃకాలంలో పవిత్రస్నానం చేయిస్తారు. దీనినే రుద్రాభిషేకం అంటారు. శివలింగంతో బాటు గండకీ నదిలో మాత్రమే లభించే సాలిగ్రామం కూడా పూజలందుకుంటుంది. దీనిద్వారా మనసులోని మలినాల్ని తొలగించుకోవడమే ఇందులోని పరమార్థం.

### మహామృత్యుంజయ మంత్రం

ప్రధాన వ్యాసం: మహామృత్యుంజయ మంత్రం
మహామృత్యుంజయ మంత్రం ఋగ్వేదం (7.59.12)లోని ఒక మంత్రము. దీనినే "త్రయంబక మంత్రము", "రుద్ర మంత్రము", "మృత సంజీవని మంత్రము" అని కూడా అంటారు. ఇదే మంత్రం యజుర్వేదం (1.8.6.i; 3.60)లో కూడా ఉంది.
ఈ మంత్రాన్ని మృత్యుభయం పోగొట్టుకోవడానికి, మోక్షం కొరకు జపిస్తారు.
ఓం త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం ఊర్వారుకమివ బంధనాత్ మృత్యోర్ముక్షీయ మామృతాత్

### పంచాక్షరి మంత్రం

పంచాక్షరి మంత్రం శివస్తోత్రాలలో అత్యుత్తమమైనది. ఈ మంత్రంలోని పంచ అనగా అయిదు అక్షరాలు "న" "మ" "శి" "వా" "య" (ఓం నమశ్శివాయ) నిరంతరం భక్తితో ఈనాడు పఠిస్తే శివసాయుజ్యం ప్రాప్తిస్తుంది.

### శివసహస్రనామస్తోత్రం

ప్రధాన వ్యాసం: శివ సహస్రనామ స్తోత్రము
శివసహస్రనామ స్తోత్రములోని వేయి నామాలు శివుని గొప్పదనాన్ని వివరిస్తాయి.

## మేధావిలా డైలాగులు కొట్టుడు కాదు



- దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికకు సిద్ధం కావాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:**

మేధావిలా డైలాగులు కొట్టుడు కాదు.. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికకు సిద్ధం కావాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా

...మిగతాది 2 లో

## ఔను తోడళ్లులు కలిసారు



### చంద్రబాబు ఇంటికి దగ్గుబాటి

**జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 25:**

ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు భేటీ అయ్యారు. సుదీర్ఘకాలం తర్వాత డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు తన తోడల్లుడు చంద్రబాబు ఉండవల్లి నివాసానికి వెళ్లి సోమవారం వెళ్లారు. తాను రచించిన 'ఆది నుంచి నేటి వరకు' అనే ప్రపంచ చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి రావాలని సీఎం చంద్రబాబును తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆహ్వానించారు.

...మిగతాది 2 లో

## ఎండాకాలం రాకముందే.. నీళ్ల కష్టాలు

- హరీశ్‌రావు



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:**

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఏ ఒక్కరోజు కూడా నీటి కష్టాల్లేవు. కానీ ఇవాళ ఎండాకాలం రాకముందే.. నీళ్ల కష్టాలు మొదలయ్యాయని హరీశ్‌రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే హైదరాబాద్‌లో తాగునీటి కష్టాలు మొలయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. వేసవి రాకముందే బోర్లు ఎండిపోతున్నాయి. ప్రజలు డబ్బులు పెట్టి వాటర్ ట్యాంకర్లు తెప్పించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంతకు ముందెప్పుడూ హైదరాబాద్‌లో ఇలాంటి తాగునీటి సంక్షోభం రాలేదు. దేశంలోనే భూగర్భ జలాలు భారీగా క్షీణించిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచింది. సామాన్యులు నీటి ట్యాంకర్ల కోసం భారీగా డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఈ రెండు పార్టీలు మాకు వద్దు

- కేసిఆర్ నిజస్వరూపం తెలవడానికి 9 సంవత్సరాలు పడితే...
- రేవంత్ రెడ్డి నిజస్వరూపం తెలపడానికి 9 నెలలే పట్టింది
- ఈ రెండు పార్టీలు మాకు వద్దు బీజేపీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్

**జయభేరి, మంచిర్యాల, ఫిబ్రవరి:**

భారతీ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా..గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీలుగా మల్కా కొమరయ్య, పులి సరోత్తం రెడ్డి లను గెలిపించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మంచిర్యాల బిజెపి పార్టీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి తో కలిసి మాట్లాడారు. నిరుద్యోగులు గ్రాడ్యుయేట్లు టీచర్లు లెక్చరర్లు మీరంతా మేధావులు.అన్ని విషయాలపట్ల అవగాహన న్నవారు.

...మిగతాది 2 లో



▸▸ మొదటిపేజీ తరువాయి

## ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ఏడాది లైఫ్ సైన్సెస్ సెక్టార్‌లో దాదాపు రూ.40,000 కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించామ న్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా హైదరాబాద్‌ను నెలకొల్పుతామన్నారు. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు జరిగాయన్నారు.జర్మన్ కంపెనీ మిల్టెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించిందన్నారు. ఈ వేదికపై మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నామని తెలిపారు. గడిచిన 25 ఏళ్లగా హైదరాబాద్ ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా పేరు నిలుపుకుందన్నారు.హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, AI సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు చెప్పుకొచ్చారు. దేశంలో హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించిందన్నారు. దేశంలో అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు సాగుతున్నాయని, 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నామన్నారుకోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు మాన్యుఫాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ రెండింటిని రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తామన్నారు. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్‌కు అనుసంధానం ఉండేలా రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తామన్నారు.రాబోయే 10 ఏళ్లలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, AI సిటీ తో పాటు మరెన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. ఇక్కడ దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో తెస్తున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. కోర్ సిటీ బయట హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు మాన్యుఫాక్షరింగ్ హబ్ ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా తీర్చిదిద్దుతాం. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రపంచం వ్యాప్తంగా పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఔటర్ రింగ్ రోడ్డు.. రీజనల్ రింగ్ రోడ్డులను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. వీటికి ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం కనుక ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి.. ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్ కు అనుసంధానానికి ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా ఏర్పాటు చేస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచానికి చిరునామాగా హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఎంచుకున్నాం. అమ్జెన్ సంస్థ నిన్ననే హైదరాబాద్ లో తమ కార్యకలాపాలను విస్తరించింది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణంతో పాటు అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా తెలంగాణ ప్రభుత్వం రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. పల రంగాల్లో 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. గత ఏడాది లైఫ్ సైన్సెస్ రంగంలో 40,000 కోట్ల పైగా పెట్టుబడులు వచ్చాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా విలేజీలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలు రానున్నాయి.

**గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధి**

ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మిల్టెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్ అండ్ జన్యు చికిత్సను ప్రారంభించింది. గత 25 ఏళ్లలో హైదరాబాద్ ఐటీ, ఫార్మా తయారీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా పేరు నిలుపుకుంది. గత ఏడాది AI హెల్త్‌కేర్ సమ్మిట్ నిర్వహించాము. హాజరైన వారికి అభినందనలు. జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌కు అభినందనలు' తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి.

## ఔను తోడళ్లులు కలిసారు

రాజకీయ భేటీ కాదని, కేవలం పుస్తకావిష్కరణకు సంబంధించి చంద్రబాబును కలిసినట్లు తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు ప్రముఖులను ఈ పుస్తకావిష్కరణ కార్యాక్రమానికి దగ్గుబాటి ఆహ్వానించారు.దగ్గుబాటి వెంకటేశ్వరావు సతీమణి దగ్గుబాటి పురందేశ్వరి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వంలో ఆమె భాగస్వామిగా ఉన్నారు. పలు కార్యక్రమాలలో చంద్రబాబు, పురంధేశ్వరి కలిసి పాల్గొన్నారు. కుటుంబానికి సంబంధించిన కొన్ని ఫంక్షన్లలో చంద్రబాబు, వెంకటేశ్వరరావు కలిశారు. కానీ దాదాపు ముప్పై ఏళ్ల తరువాత చంద్రబాబు నివాసానికి వెంకటేశ్వరావు వెళ్లడం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం దగ్గుబాటి పాలిటిక్స్ లో అంతగా యాక్టివ్‌గా లేరు. ఎన్నికలకు ముందు తనయుడితో కలిసి వైసీపీలో చేరడం తెలిసిందే. కుమారుడు దగ్గుబాటి చెంచురామ్ కు ఎమ్మెల్యే సీటు కోసం గట్టిగానే ప్రయత్నించారని అప్పట్లో ప్రచారం జరిగింది.

తోడల్లుళ్లు చంద్రబాబు, దగ్గుబాటి వెంకటేశ్వరావుల మధ్య 1995 ఎపిసోడ్ తరువాత కాస్త పెరిగినట్లు సన్నిహితులు చెబుతుంటారు. పార్టీ, రాష్ట్ర ప్రజల క్షేమం కోసం తాను మామ ఎన్టీఆర్ నుంచి అధికారం సొంతం చేసుకోవాల్సి వచ్చిందని.. దానిపై నందమూరి కుటుంబంతో ముందుగానే చర్చించినట్లు కొన్ని నెలల కిందట బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న కార్యక్రమంలో చంద్రబాబు తెలిపారు. కానీ లక్ష్మి పార్వతి అతిజోక్యంతో అసంతృప్తిగా ఉన్న టీడీపీ ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టి చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రి అయ్యారని తెలిసిందే. వైస్ రాయ్ హోటల్ ఘటన, అనంతరం ఎన్టీఆర్ ను గద్దె దింపిన ఎపిసోడ్ తరువాత చంద్రబాబు.. తనకు మద్దతు తెలిపిన హరికృష్ణను, వెంకటేశ్వరావును దూరం పెట్టినట్లు విమర్శలు సైతం ఉన్నాయి. దాంతో ఇన్నేళ్లుగా చంద్రబాబు నివాసానికి వెంకటేశ్వరావు వెళ్లలేదని సమాచారం. మరోవైపు దగ్గుబాటి సైతం క్రమంగా యాక్టివ్ పాలిటిక్స్ కు దూరమవుతూ వచ్చారు. దాదాపు 30 ఏళ్ల తరువాత తన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించేందుకు చంద్రబాబు నివాసానికి దగ్గుబాటి వెళ్లడం హాట్ టాపిక్ అవుతోంది.

## మేధావిలా డైలాగులు కొట్టుడు కాదు

కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో లంబాడ సోదరుల భూములు గుంజుకునే ప్రయత్నం చేసిండు రేవంత్ రెడ్డి. కానీ స్థానిక రైతులు అధికారులకు నిరసన తెలిపి అక్కడ్నుంచి పంపించేశారు. ఇక రేవంత్ రెడ్డికి అహం దెబ్బతిని 40 మందిని జైల్లో పెట్టించిండు. అందులో దళిత, గిరిజన రైతులు ఉన్నారు. వారందరిని పరిగి, సంగారెడ్డి, చర్లపల్లి జైలుకు పంపించారు. ఆ రైతుల తరపున అన్ని కమిషన్లను కలిసి సీఎం రేవంత్ ప్రవర్తనతో పాటు కాంగ్రెస్ పాలకుల గురించి వివరించాం. మొత్తానికి న్యాయపోరాటం చేసి రైతులను జైళ్ల నుంచి విడిపించామని కేటీఆర్ గుర్తు చేశారు.

ఇక ఇటీవలే నేను లగచర్ల పోయాను. 30 వేల మందికి పైగా తరలివచ్చారు. రేవంత్ రెడ్డిని తరిమికొడుతాం అని హెచ్చరించారు. సొంత నియోజకవర్గం కొడంగల్‌లోనే రేవంత్ రెడ్డికే దిక్కు లేదు.. మీ కడియం శ్రీహరి ఉంటాడా అని అడుగుతున్నాను. తెల్లారిలేస్తే నీతులు మాట్లాడుతడు.. ప్రపంచంలో నా కంటే మేధావి ఎవరు లేరన్నట్టు ప్రవర్తిస్తుండు.. ఆ లెవల్‌లో ఫోజులు కొడుతుండు కడియం శ్రీహరి. మరి నీతివంతమైన డైలాగులు కొట్టే పెద్దమనిషి.. ఏమన్న ఇజ్జత్ ఉంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రా. దమ్ముంటే రా.. భీకరమైన డైలాగులు ఎందుకు.. నిజంగా నీవు చేరిన కాంగ్రెస్ పార్టీకి ఆదరణ ఉందనుకుంటే రాజీనామా పెట్టు.. ఉప ఎన్నికకు రా. సుప్రీంకోర్టులో కొట్లాడుతున్నాం.. న్యాయం జరుగుతది.. 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయి. బరాబర్ కొట్లాడాలి.. వీళ్ల సంగతేంటో తేల్చాలి అని కేటీఆర్ అన్నారు.

మోసపోయామని ప్రజలకు కూడా అర్థమైంది.. ప్రజలకు కూడా తెలియాలి.. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తది. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తది.. రేవంత్ రెడ్డిని చూసిన తర్వాతనే కేసీఆర్ విలువ తెలుస్తుంది. ప్రజలకు కూడా తెలిసిరావాలి. రుణమాఫీ లేదు, రైతుబంధు, కల్యాణలక్ష్మి లేదు. తెలంగాణ రైతులకు టకీటకీమని డబ్బులు పడడం లేదు కానీ.. టకీటకీమని ఢిల్లీలో మాత్రం మోగుతుంది.. ఎందుకంటే పదవిని కాపాడుకోవాలి కాబట్టి. బిల్డర్లు, కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వద్ద దోచుకుని ఢిల్లీలో అప్పజెప్పుతుండు అని కేటీఆర్ ఆరోపించారు.

# మళ్లీ తెరపైకి త్రిభాషా సూత్రం.. ఉద్యమం

**కేంద్ర ప్రభుత్వం బలవంతంగా త్రిభాషా సూత్రం కింద హిందీ భాషను అమలులోకి తీసుకురావాలన్న ప్రయత్నాలను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడులో అమలు చేయడానికి ప్రయత్నించడాన్ని మొదటినుంచి ఆ రాష్ట్రం వ్యతిరేకిస్తున్న చరిత్ర ఉంది. హిందీ వ్యతిరేక ఉద్యమాల్లో ఎందరో ప్రాణాలు కోల్పోయారు. కొన్ని వేలమంది అరెస్టు అయ్యారు. ఇప్పుడు మళ్లీ ఈ వివాదం తెరపైకి వచ్చింది.**



హిందీని అంగీకరించే రాష్ట్రాలు తమ మాతృభాషను కోల్పోతాయని, అవసరమైతే తమ రాష్ట్రం భాషా యుద్ధానికి సిద్ధంగా ఉందని తమిళనాడు డిఎంకె ప్రభుత్వం స్పష్టం చేయడం కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వివాదం రాజుకుంటోంది. జాతీయ విద్యా విధానాన్ని పూర్తిగా స్వీకరించకపోతే, ప్రస్తుతం అమలవుతున్న సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) కింద రాష్ట్రానికి దాదాపు రూ. 2400 కోట్ల నిధులు కేటాయించడం కుదరదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెగేసి చెప్పడం మళ్లీ హిందీ వ్యతిరేక ఉద్యమానికి సన్నాహాలు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తీవ్రంగా స్పందించి కేంద్ర ప్రభుత్వానికి ఘాటుగా సమాధానం ఇచ్చారు.ఇది మీ సొంతడబ్బు కాదని, పన్నుల వికేంద్రీకరణనుండి తమ రాష్ట్రానికి రావలసిన డబ్బు వాటా మాత్రమే డిమాండ్ చేస్తున్నామని ఎత్తిచూపారు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ మీరు (బిజెపి) మమ్మల్ని బెదిరించాలని అనుకుంటే అది తమిళనాడులో ఎప్పటికీ జరగదు" అని చెన్నైలో డిఎంకె సారథ్యంలో జరిగిన నిరసన ర్యాలీలో స్టాలిన్ హెచ్చరించారు. ఇది ద్రావిడ భూమి, పెరియార్ భూమి... అని బిజెపికి గుర్తు చేస్తూ.. గతసారి మీరు తమిళ ప్రజల హక్కులను హరించడానికి ప్రయత్నించినప్పుడు వారు 'గోబ్యాక్ మోడీ' అని ఉద్యమించారు. మీరు మళ్లీ ప్రయత్నిస్తే ఈసారి 'గో అవుట్ మోడీ' అన్న నిరసనలతో మిమ్మల్ని వెనక్కు పంపడానికి భారీ ఎత్తున ఆందోళన లేవడం తథ్యం' అని హెచ్చరించారు. ఉదయనిధి స్టాలిన్ హిందీని అంగీకరించడంపై ఎదురయ్యే అనర్థాలను తెలియజేస్తూ అనేక రాష్ట్రాలు తమ మాతృభాషలను కోల్పోతున్నాయని ఉదాహరణగా భోజ్‌పురి, బీహార్, హర్యానీ భాషలు హిందీ చొరబాటుతో దాదాపు అంతరించాయని వివరించారు. త్రిభాషా సూత్రంపై దక్షిణాది రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య చాలా కాలంగా వివాదం ఉంటోంది. ఐదేళ్ల క్రితం కేంద్రం కొత్త విద్యావిధానాన్ని ప్రకటించింది. అప్పటి నుంచి ఈ వివాదం మరింత వైరుధ్యంగా పెరిగింది. ఈ కొత్త విద్యావిధానం కింద విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలను నేర్చుకోవలసి వస్తుంది. వీటిలో హిందీ ఒకటి.

**వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని హిందీభాష చిచ్చును రగిలించి తమిళనాడును రాజకీయంగా చీలికలు తెచ్చి తమ పబ్బం గడుపుకోవాలన్నది బిజెపి ఎత్తుగడ. చారిత్రకంగా చూస్తే తమిళ ఓటర్లు బిజెపికి దూరంగానే ఉంటున్నారు. 2016లో మొత్తం 234 సీట్లలో బిజెపి పోటీచేసినా ఒక్కస్థానం కూడా దక్కలేదు. 2021లో కేవలం 20 స్థానాల్లో మాత్రమే పోటీ చేసినా, నాలుగు మాత్రమే గెల్చుకుంది. లోక్‌సభ ఎన్నికల రికార్డు చూసినా అధ్వానమే. 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా సున్నాయే వచ్చింది.తమిళనాడు చారిత్రాత్మకంగా 'ద్విభాషా' విధానాన్ని కలిగి ఉంది.**

గత వారం వారణాసిలో కేంద్ర విద్యామంత్రి ప్రధాన్ తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రత్యేకించి రాజకీయ ప్రయోజనాల కారణంగా ఈ విధానాన్ని అంగీకరించడం లేదని ఆరోపించారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని హిందీభాష చిచ్చును రగిలించి తమిళనాడును రాజకీయంగా చీలికలు తెచ్చి తమ పబ్బం గడుపుకోవాలన్నది బిజెపి ఎత్తుగడ. చారిత్రకంగా చూస్తే తమిళ ఓటర్లు బిజెపికి దూరంగానే ఉంటున్నారు. 2016లో మొత్తం 234 సీట్లలో బిజెపి పోటీచేసినా ఒక్కస్థానం కూడా దక్కలేదు. 2021లో కేవలం 20 స్థానాల్లో మాత్రమే పోటీ చేసినా, నాలుగు మాత్రమే గెల్చుకుంది. లోక్‌సభ ఎన్నికల రికార్డు చూసినా అధ్వానమే. 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా సున్నాయే వచ్చింది.తమిళనాడు చారిత్రాత్మకంగా 'ద్విభాషా' విధానాన్ని కలిగి ఉంది. అంటే తమిళం, ఆంగ్ల భాషలను బోధిస్తుంది. 20వ శతాబ్దం ప్రారంభం నుంచి దక్షిణ భారత రాష్ట్రం తమిళనాడులో (గతంలో మద్రాస్ రాష్ట్రం, మద్రాస్ ప్రెసిడెన్సీలో భాగం) హిందీ వ్యతిరేక ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి.

1937లో సి.రాజగోపాలాచారి నేతృత్వంలోని మొదటి భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సి) ప్రభుత్వం మద్రాస్ ప్రెసిడెన్సీ పాఠశాలల్లో హిందీబోధన తప్పనిసరి చేయాలని ప్రయత్నించింది. దీనికి పెరియార్ ఇవి రామస్వామి, సోమసుందర భారతీయార్, ప్రతిపక్ష జస్టిస్ పార్టీనుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మూడేళ్ల పాటు సాగిన ఉద్యమాలలో 1198 మంది అరెస్టు కాగా, ఇద్దరు మరణించారు. 1940లో తప్పనిసరి హిందీ విద్యాబోధనను ఉపసంహరించుకున్నారు. దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, 1950 జనవరి 25న కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత అనేక హిందీయేతర రాష్ట్రాలు హిందీని ఏకైక అధికార భాషగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించాయి.అప్పటి మద్రాస్ రాష్ట్రంలో డిఎంకె (ద్రవిడ మున్నేట్ర కజగం) నేతృత్వంలో హిందీ వ్యతిరేక ఉద్యమం సాగింది. 1965 జనవరిలో విద్యార్థుల మద్దతుతో హిందీ వ్యతిరేక ఉద్యమం హింసాత్మక సంఘటనలతో రెండు నెలల పాటు సాగింది. పారామిలిటరీ ప్రమేయంతో ఇద్దరు పోలీసులతో సహా 70 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి హిందీయేతర రాష్ట్రాలు కోరుకున్నంత కాలం ఇంగ్లీష్ అధికారిక భాషగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. దీంతో అల్లర్లు, విద్యార్థుల ఆందోళనలు సద్దు మణిగాయి. 1967లో ఇందిరా గాంధీ ప్రభుత్వం అధికారిక భాషల చట్టాన్ని సవరించింది. ద్విభాషా విధానాన్ని నిర్ధారించింది. 1968, 1986లో కూడా హిందీ వ్యతిరేక ఉద్యమాలు జరిగాయి. హిందీ భాష తప్పనిసరి అని కేంద్ర ప్రకటిస్తున్నప్పుడెల్లా దాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడులో ఉద్యమాలు సాగుతుండడం పరిపాటి అవుతోంది. దీనిపై లేనిపోని రాద్ధాంతాలకు పోకుండా దక్షిణాది రాష్ట్రాల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం ఫెడరల్ స్ఫూర్తిని గౌరవించినట్టు అవుతుంది.

## ఈ రెండు పార్టీలు మాకు వద్దు

అన్ని పార్టీల చరిత్రను కళ్లారా చూసినవారు.ఇప్పుడు మీ వైపు తెలంగాణ సమాజమంతా చూస్తుంది. తెలంగాణ సమాజం పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని గెలిపించి ఒక సంకేతాన్ని ఇచ్చింది. దిక్సూచిగా నిలిచింది. ఆ ప్రజల అభిప్రాయం మేరకు మీరు కూడా బీజేపీకి ఓటు వేయాలని కోరారు. తొమ్మిది న్నర సంవత్సరాలు టిఆర్ఎస్ చూసాము..ఎన్నో సంవత్సరాలు చూసినా మరోసారి అవకాశం ఇద్దామని కాంగ్రెస్ కి ఓటు వేసాము.కేసిఆర్ నిజస్వరూపం తెలవడానికి 9 సంవత్సరాలు పడితే రేవంత్ రెడ్డి నిజస్వరూపం తెలపడానికి 9 నెలలే పట్టింది.ఈ రెండు పార్టీలు మాకు వద్దు బీజేపీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజల నిర్ణయాన్ని.. ప్రజల ఆలోచనను బలపరిచే విధంగా మీ తీర్పు ఉంటుందని భావిస్తున్నాము. 317 జీవో తీసుకొచ్చి కేసీఆర్ టీచర్లకు కంటిమీద కునుకు లేకుండా చేశారు.భార్య ఒక దగ్గర భర్త ఒక దగ్గర. పుట్టిన జిల్లా ఒకటి పని చేసే జిల్లా మరొకటి ఇలా కెసిఆర్ నరకం చూపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రభుత్వం రాగానే ఈ జీవో ని సరిచేస్తామని మీ ఇచ్చింది. ఆ పని చేయక టీచర్ల దగ్గరికి వెళ్లే ముఖం లేక డైరెక్ట్‌గా అభ్యర్థిని పెట్టలేదు. టీచర్లు లెక్చరర్లు మీ సమస్యలు, 317 జీవో, సిపిఎస్ పెన్షన్ విధానం, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్, ఐదు డిఏల పెండింగ్, మీకు ఇస్తా అన్న హెల్త్ కార్డులు, పదివేల స్కూల్లో హెడ్మాస్టర్ పోస్టులు, ఫీజు రియంబర్స్మెంట్ బాకీలు.. ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా టీచర్లను కాంగ్రెస్ మరోసారి మోసం చేసిందన్నారు. .ఎవరు గెలిచినా మేము కాంగ్రెస్ కు పోతామని మాట్లాడుతున్నారు.అధికార పార్టీ వారు గెలిస్తే మీ కళ్ళల్లో మట్టి కొట్టి బానిస లెక్క ఉంటారు.రేపు మీ సమస్యల పట్ల కొట్లాడే పార్టీ భారతీయ జనతా పార్టీ ఒక్కటే.కెసిఆర్.. నాలుగు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఉద్యోగాల కల్పన చేస్తానని చేయలేదు అందుకే ఆయనను ఓడగొట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రియాంక గాంధీ చేత నిరుద్యోగులకు పాలసీని ప్రకటించారు. అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నాలుగు వేల భృతి ఇస్తామన్నారు. 2లక్షల కొత్త ఉద్యోగాలు నింపుతామన్నారు. 10 లక్షల రూపాయల వరకు ఇంట్రెస్ట్ ఫ్రీ రుణాలు ఇస్తామన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రైవేటు కంపెనీలలో ఐటీ కంపెనీలలో తెలంగాణ యువతకు 75% లోకల్ రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పారు.ఏ ఒక్కటైనా అమలు చేయలేదని విమర్శించారు. పాత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లకు అపాయింట్మెంట్ లెటర్స్ ఇస్తున్నారు తప్ప కొత్త ఉద్యోగాలు ఇవ్వలేదు. ఇవన్నీ అర్థమయ్యే రేవంత్ రెడ్డి నిన్న వచ్చి వారు గెలిచే పరిస్థితి లేదు అని తేల్చిచెప్పారు. ఈ ఒక్క ఎమ్మెల్సీ గెలిస్తే ఏంటి ఓడితే ఏంటి.. గెలిచిన ఓడిన నా ప్రభుత్వానికి వచ్చే ప్రమాదం ఏం లేదని చెప్పి ఆయన మాట్లాడారు.ఆయనకు ఆశలు సన్నగిల్లాయి.అందువల్ల పట్టభద్రులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో అధికారం ఉన్న పార్టీ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్య అర్థం చేసుకొని 140 కోట్లలో కోట్ల మంది యువతను దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకపోతే దేశ నిర్మాణం చేయలేమని.. 11 ఆర్థిక వ్యవస్థ నుంచి 5వ ఆర్థిక వ్యవస్థకు ఎదిగిన దేశం 3వ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే యువతను భాగస్వాములు చేయాలని నాలుగు లక్షల కోట్ల రూపాయలు 2024 25 బడ్జెట్లో పెట్టారు.స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసారన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలలో ఉద్యోగుల కల్పన కోసం.. ప్రైవేటు కంపెనీలను పెట్టుకోవడానికి వడ్డీ లేని రుణాలు ఇచ్చి నిరుద్యోగ సమస్య రూపుమాపేందుకు బాటలు వేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఎప్పుడు పతనమైనా.. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీనే విజయం సాధిస్తుంది.మోడీ గారి అండదండలతో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక పరిపుష్టితో గొప్పగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. బిఆర్ఎస్ ముగిసిన కథ. కాంగ్రెస్ పార్టీ విఫలమైంది. ఎక్కడికక్కడే కూడబల్కొని ప్రలోభాలను, సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలను, డబ్బు ప్రవాహాన్ని అడ్డుకొని.. ధర్మాన్ని న్యాయాన్ని గెలిపించండని పిలుపునిచ్చారు. రేపటి మీ సమస్యల పరిష్కారం కోసం అండగా ఉండే భారతీయ జనతా పార్టీని గెలిపించాలని నేను చేతులు జోడించి వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను.పార్లమెంట్లో మేమున్నాము అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ఉన్నారు శాసన మండలిలో కూడా మీ పక్షాన కొట్లడడానికి గళమెత్తే అవకాశాన్ని ఇవ్వాలని ఈటెల రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

# ఒబేసిటీ నియంత్రణ కోసం 10 మంది

■ నామినేట్ చేసిన ప్రధాని

జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:



ఒబేసిటీ (ఊబకాయం, స్థూలకాయం) పెద్ద ఆరోగ్య సమస్యగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 250 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) నివేదికలు చెబుతున్నాయని వివరించారు. అలాగే ఇండియాలో కూడా ఎనిమిది మందిలో ఒకరు అధిక బరువుతో బాధపడుతున్నారని, ఈ సమస్య నుంచి అధిగమించాలని ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. తినే ఆహారంలో నూనె వాడకాన్ని తగ్గించడంపై కూడా మోదీ మాట్లాడారు. దీన్ని ఒక ఉద్యమంలా కొనసాగించేందుకు ఓ 10 మంది ప్రముఖులను నామినేట్ చేశారు.అధిక బరువు సమస్యను నివారించడం, ఆహారంలో నూనె వాడకం తగ్గించడంపై అవగాహన కల్పించడమే కాకుండా, దానికి అసరమైన జాగ్రత్త చర్యలు తీసుకునేంటూ ఈ మూమెంట్‌ను మరింత ముందు తీసుకెళ్లేందుకు ప్రధాని పది మందిని నామినేట్ చేస్తూ ఎక్స్ వీడియో పోస్ట్ చేశారు. "నిన్నటి మన్‌కీ బాత్‌లో చెప్పినట్లుగా.. ఊబకాయంపై పోరాటాన్ని బలోపేతం చేయడానికి, ఆహారంలో నూనె వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కల్పించడానికి నేను ఈ వ్యక్తులను నామినేట్ చేయాలనుకుంటున్నాను. మన ఈ ఉద్యమం మరింత పెద్దదిగా మారేందుకు ఒక్కొక్కరు మరో పది మందిని నామినేట్ చేయాలని కూడా కోరుతున్నాను" ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. అయితే మోదీ నామినేట్ చేసిన వారిలో మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర, భోజ్‌పురి నటుడు, గాయకుడు, బీజేపీ నేత నిరహువా (దినేష్ లాల్ యాదవ్), అథ్లెట్ మనూ భాకర్, వెయిట్ లిఫ్టర్ మీరాబాయ్ చాను, మలయాళ నటుడు మోహన్‌లాల్, ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నందన్ నీలేకని, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నటుడు మాధవన్, సింగర్ శ్రేయా ఘోషల్, సుధా మూర్తి ఉన్నారు.ఎందుకు మోదీ ఈ ఉద్యమం మొదలుపెట్టారంటే.. ఊబకాయం తెలియకుండానే అనేక మంది జీవితాలను క్లిష్టం చేస్తుంది. ఊబకాయం శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోవడం, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటుతో పాటు మరికొన్ని రకాల క్యాన్సర్లు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు, ఫాస్ట్ ఫుడ్ వంటి ఆహార పదార్థాలు బరువు పెరగడానికి కారణం అవుతున్నాయి. అలాగే అధిక నూనె వినియోగం ఊబకాయానికి ప్రధాన కారణం, ఎందుకంటే నూనెలు కేలరీలు అధికంగా ఉంటాయి, ఒక టేబుల్ స్పూన్ నూనె దాదాపు 120 కేలరీలు కలిగి ఉంటుంది. ఎక్కువ శుద్ధి చేసిన నూనెలను తీసుకోవడం, ముఖ్యంగా ట్రాన్స్ ఫ్యాట్స్, ఒమేగా 6 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉన్న నూనెను వాడటం వల్ల కొవ్వు అధికంగా పేరుకుపోయేలా చేస్తాయి. ఇది బరువు పెరగడానికి కారణం అవుతుంది. కాలక్రమేణా, అధిక నూనె వినియోగం జీవక్రియకు అంతరాయం కలిగిస్తుంది, చెడు కొలెస్ట్రాల్‌ను పెంచి, ఇన్సులిన్ నిరోధకతకు దోహదం చేస్తుంది. అందుకే ఊబకాయంపై పోరాటం గురించి ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్‌లో ప్రస్తావించడమే కాకుండా.. ప్రజలకు అవగాహన కల్పించాలని ఓ పది మంది ప్రముఖలను నామినేట్ చేశారు. చూడాలి మరి ఆ పది మంది ఎవరిని నామినేట్ చేస్తారో.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు మేలు

- ఇచ్చిన మాట ప్రకారం 56 వేల ఉద్యోగాలు ఇచ్చాం
- మరొకసారి అండగా ఉండండి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి
- గజ్వేల్ లో మీడియా సమావేశం
- పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 25 :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ఓ ప్రైవేయిట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల మీడియా సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగలను భర్తీ చేశారని కొనియాడారు. దానికి తోడు తన నాయకత్వ పట్టిమతో తెలంగాణను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చారని తెలిపారు. తెలంగాణకు కాంగ్రెస్ హాయంలో వచ్చిన రూ. రెండు లక్షల కోట్ల పెట్టు బడులతో వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. యువత కోసం నిరుద్యోగుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ కు కాంగ్రెస్ పార్టీకి గ్రాడ్యుయేట్లు అండగా నిలబడాలని కోరారు. ఈ నెల 27న జరిగే పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సీఎం కేసిఆర్ తన అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తూ మరో మారు నిరుద్యోగులను మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, న్యాయవాది బెజగామ గోపాలరావు, మండల పార్టీ అధ్యక్షులు మద్దూరి మల్లారెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు మోనగారి రాజు, ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, నేతలు బంగారు రెడ్డి, ప్రశాంత్ రాచకొండ, క్యాసారం బాబా, కృష్ణ, రాజు, అనిల్ రెడ్డి, ఉప్పల ప్రవీణ్, సమీర్ ఈర్షద్, నందు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి రైతులు ఆగమైతుర్రు

- తపస్పల్లి రిజర్వాయర్ నుండి కొండపాక మండలంలోని గ్రామాలకు వెంటనే సాగునీరు విడుదల చేయాలి
- రాష్ట్ర మాజీ ఎఫ్డీసీ వంటేరు ప్రతాప్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 25 :**

తపస్పల్లి రిజర్వాయర్ నుండి కొండపాక మండలంలోని గ్రామాలకు వెంటనే సాగునీరు అందించాలని గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం సకాలంలో తపస్పల్లి రిజర్వాయర్ నింపి ఎండాకాలం ప్రారంభంలోనే కాలువల ద్వారా కొండపాక మండలంలోని గ్రామాలకు సాగునీరును కేసీఆర్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. మండుటెండల్లో సైతం చెరువులను కుంటలను చెక్ డ్యాముల నింపి మత్తడ్లను పారించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల కక్ష కట్టి కొండపాక మండలంలోని కొండపాక, దమ్మక్కపల్లి, సిరిసిన గండ్ల, మరపడగా, ఖమ్మం పల్లి, తిమ్మారెడ్డి పల్లి గిరాయిపల్లి, జప్తి నాచారం, దుద్దెడ గ్రామాలలోని రైతులకు సాగునీరును అందక రైతులు విలువిల్లాడుతున్నారని తెలిపారు. గతంలోని కెసిఆర్ ప్రభుత్వాలయంలో మల్లన్న సాగర్ నుండి కొండపాక మండలానికి తన్నల్ కోసం దాదాపు 200 మీటర్లు టన్నల్ తోవ్వడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం మారడం వలన పనులు పూర్తికాలేదని తెలిపారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మల్లన్న సాగర్ నుండి కొండపాక మండలానికి టన్నల్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు, దీనివలన కొండపాక టపాస్పల్లి రిజర్వాయర్కు నీళ్లను తరలించవచ్చు అన్నారు మల్లన్నసాగర్ నుండి కొండపాక టన్నల్ కంప్లీట్ అయిపోయి కొండపాక మండలంలోని గ్రామాలకు గ్రావిటీ ద్వారా రైతులకు పుష్కలంగా సాగునీరును అందించవచ్చు అన్నారు. మల్లన్న సార్ కింద కెనాల్స్ కానీ కొండపోచమ్మ సార్ కింద కెనాల్ పనులు కొన్ని పెండింగ్లో ఉండడం వలన పెండింగ్ పనులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను విడుదల చేయలేకపోవడం వలన పనులు అసంపూర్తిగా ఉండటం వలన, కాంగ్రెస్ నిర్లక్ష్యం వలన రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వలన కొండపాక మండలంలోని అనేక గ్రామాలలో పంటలు ఎండిపోతున్నాయి అన్నారు అదేవిధంగా జగదేకపూర్ మండలంలో కూడా పంటలు ఎండిపోతున్నాయి అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి కాలువలలో సాగునీరును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కాలువలు పూడిపోయే విధంగా తయారయ్యాయని ప్రతాప్ రెడ్డి తెలిపారు. వెంటనే నీళ్ళని వదలకపోతే పెద్ద ఎత్తున రైతులతో ఉద్యమం ఉద్యమం చేపడుతామని తెలిపారు.

## ఉపాధ్యాయులకు పెద్ద పీట

**జయభేరి, విశాఖపట్నం:**

టీడీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్య వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని, ఉపాధ్యాయులు పట్ల వైసీపీ ప్రభుత్వం దారుణంగా వ్యవరించిందని, మద్యం దుకాణాలు వద్ద ఉపాధ్యాయులను పెట్టిన ఘనత వైసీపీ కె దక్కుతుందని, విద్య రంగం అభివృద్ధి కోసం రఘువర్మను గెలిపించుకోవాలని, మొదటి ప్రాధాన్యత ఓటు తో రఘువర్మ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. 11 సీట్లు ఉన్న జగన్ కు ప్రతిపక్ష హోదా అడిగే నైతిక హక్కు లేదని అన్నారు.

## భక్తుల దర్శనార్థం భారీ ఏర్పాట్లు

- శివరాత్రి పురస్కరించుకుని రామేశ్వరంలో ఏర్పాట్లను పరిశీలించిన సిఐ విజయ్ కుమార్
- భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేసిన భారీకేడ్లు, సదుపాయాల పరిశీలన

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 25 :**



ఉత్తర రామేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రం బ్రహ్మోత్సవాలలో భాగంగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్షలాదిమంది భక్తులు దర్శనార్థం వస్తున్న క్రమంలో పోలీసులు పుణ్యక్షేత్రం వద్ద భక్తులకు సంబంధించిన క్యూలైన్లు, అదేవిధంగా భారీకేడ్లను పరిశీలించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ వాహనాల రాకపోకలు రద్దీ పరిస్థితులను పరిశీలించారు.
శివరాత్రి పర్వదినాన షాద్ నగర్ నియోజకవర్గ నుండే కాకుండా ఇతర నియోజకవర్గాలు జడ్చర్ల, మహబూబ్ నగర్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, హైదరాబాద్ ఇంకా ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు ఆలయాన్ని సందర్శించనున్నారు. ఓవైపు జాతర మరోవైపు శివరాత్రి వేడుకలు ఘనంగా జరగనున్న నేపథ్యంలో భక్తులు ఉపవాస దీక్షల విరమణ అదేవిధంగా జాగరణ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతాయి.
ఉదయం సాయంత్రం రాత్రి వేళలో భక్తులు వేలాదిగా తల్లి వచ్చే అవకాశాలు ఉండడంతో ఇక్కడ ఆలయ నిర్వహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. అయితే మంగళవారం రామేశ్వరం ఆలయాన్ని సిఐలు విజయకుమార్, చంద్రశేఖర్, ఎస్సై శరత్ కుమార్ తదితరులు ఇక్కడ సౌకర్యాల గురించి ఆరా తీశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూస్తామని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ తోనే పేదబడుగు వర్గాలకు న్యాయం

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి..!
- మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు..!

**జయభేరి, జగదేవపూర్, ఫిబ్రవరి 25 :**



మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పార భాను ప్రకాష్ రావు అన్నారు. మంగళవారం జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం అని అన్నారు. ఈ నెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్క పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డికి పట్టభద్రులందరూ 2వ నెంబర్ పైన వారి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో చట్లపల్లి మాజీ ఎంపిటిసి స్రవంతి నర్సింలు, మందాపూర్ గ్రామ మాజి సర్పంచ్ బిక్షపతి, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ దాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజు, శ్రీ కొండపోచమ్మ డైరెక్టర్ కోట ఆశయ్య, నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండయ్య, మహేందర్ రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు ఆబ్బు, ఆంజద్, రవి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి విస్తృత ప్రచారం

- పరవాడ మండలంలో పీడీఎఫ్ ఎమ్మెల్సి అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరి విస్తృత ప్రచారం

**జయభేరి, పరవాడ:**




రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పీడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోరెడ్ల విజయ గౌరి కిమొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరుతూ పరవాడ మండలంలో మంగళవారం పిడిఎఫ్, యుటిఎఫ్ నాయకులు, పిడిఎఫ్ అభ్యర్థి విజయ గౌరీ పరవాడ బాలురు, బాలికల హైస్కూల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం విజయ్ గౌరి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయుచున్న కే విజయ గౌరి అనే నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎందుకంటే ఎమ్మెల్సీ ఎన్నికల వేళ ఓటు ఎవరికి వేయాలి? ఎవరికి వేయకూడదు? ఎందుకు వేయాలి? ఎందుకు వేయకూడదు? అనే దానిపై ప్రతి చోట చర్చ జరుగుతున్నది. ఇలాంటి సందర్భంలో ఉపాధ్యాయుల ఉపాధ్యాయులు అంటేనే ప్రశ్నించేవారు. శాసన మండలి దాని ఉద్దేశ్యం పూర్తిగా నీరు గార్చే విధంగా రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలను మార్చేశాయి. కాబట్టి ఇలాంటి సందర్భంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు కోసం నిరంతరం ఉద్యమాలే ఊపిరిగా పీడీఎఫ్ అభ్యర్థులు ఇప్పటికే పోరాటం చేస్తున్న నేపథ్యంలో ఎవరికి ఓటు వెయ్యాలి అనే విషయాన్ని నిర్ణయించు కోవాల్సింది, ఎంచుకోవాల్సింది ఉపాధ్యాయులే కాబట్టి శాసన మండలి యొక్క ఉద్దేశాన్ని నెరవేర్చి, హోదాని, ఉన్నతిని కాపాడే నిజాయితీగా ఉపాధ్యాయుల సమస్యలపై ప్రతిరోజు పోరాటం చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి ఉత్తరాంధ్ర నుంచి ఒక ఉత్తమ మహిళను శాసనమండలికి పంపించవలసినదిగా ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ఆమె తెలియజేస్తూ సీరియల్ నెంబరు ఒకటి లో ఒకటి వేసి శాసనమండలి కి పంపించాలని ఈనెల ఫిబ్రవరి 27 ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుంది కాబట్టి తప్పనిసరిగా వచ్చి అత్యధిక ఓట్లు మెజార్టీతో తనను గెలిపించాలని విజయ్ గౌరీ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ నాయకులు ప్రకాష్, రాము, పార్వతి తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 25 :**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చాంద్ ఖాన్ మక్త గ్రామంలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో 5వ తరగతి విద్యార్థులు వివిధ తరగతులకు పాఠాలు బోధించి ఉత్సాహంగా గడిపారు. తదుపరి వారి అనుభవాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసి చాలా సంతోషం వ్యక్తం చేశారు.. ఇట్టి కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన గౌరవ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం కనకరాజు మరియు పిఆర్టియు మండల అధ్యక్షులు తోకల చంద్రశేఖర్ రెడ్డి, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు, శ్రీనివాసరావు, ఆంజనేయులు శ్రీపాల్ రెడ్డి, రాజ నరేందర్ రెడ్డి, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరాల ప్రశాంత్ కుమార్, సుమన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు..

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించండి



**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 25 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల కేంద్రంలోని గ్రాడ్యుయేట్లను కలిసి కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటును ఇయ్యాలని అభ్యర్థించారు. మంగళవారం మాజీ ఎంపీటీసీ యాదగిరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. పట్టభద్రుల బాసటగా నరేందర్ ఉంటాడని, నిస్వార్థంగా నిబద్ధతతో విధేయతగా సమిష్టికృషితో ఉంటాడని అంకితభావంతో పనిచేస్తారని పటిష్టమైన ప్రణాళికతో కాంగ్రెస్ ముందుకు వెళుతుందని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పనిచేస్తుందని వారు అన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించండి



**జయభేరి, పరవాడ:**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి పాకలపాటి రఘువర్మ అభ్యర్థత్వాన్ని బలపరస్తూ పరవాడ జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ నందు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను కలిసి మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల కూటమి నాయుకులు అభ్యర్థించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు లక్ష్మణరావు , పంచకర్ల ప్రసాద్ ,మాజీ ఎంపీపీలు పైల జగన్నాథ రావు ,మాసవరపు అప్పలనాయుడు, పెందుర్తి మాజీ జెడ్పిటిసి రెడ్డి నారాయణరావు,, మండల టీడీపీ అధ్యక్షుడు వియ్యపు చిన్నా, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, పరవాడ సర్పంచ్ ఎస్ అప్పలనాయుడు,కూటమి నాయకులు రెడ్డి శ్రీను, అవగడ్డ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరదేశిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం



**జయభేరి, పరవాడ:**

పరవాడ గ్రామంలో పరదేశీమాంబ అమ్మవారి పండుగ ఘనంగా నిర్వహించారు. అమ్మవారి పండగ మహోత్సవ సందర్భంగా పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని గ్రామ నాయకులు చేతుల మీదుగా కమిటీ వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయుకులు మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నాము అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ ఎస్ అప్పలనాయుడు, ఎంపీటీసీ పైల శ్రీనివాసరావు ,మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు, మండల జనసేన పార్టీ ఇంచార్జి పంచకర్ల ప్రసాద్, మాజీ జడ్పీటీసీ పయిల జగన్నాధరావు కుటమి నాయుకులు బుగిడి గోవింద్, మోటూరు సన్యాసి నాయుడు, కమిటీ నాయుకులు రెడ్డి సింహాచలం, రెడ్డి శ్రీనివాస్, రెడ్డి ఎర్రి నాయుడు, పైల సురేష్, బిజెపి నాయుకులు గండి నమో బాబు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## కుమారుడి వివాహానికి ఎమ్మెల్యేకు శుభలేఖ

■ మాజీ కౌన్సిలర్ ఉమా-రఘుపతి గౌడ్

జయభేరి, పరకాల, ఫిబ్రవరి 25:

పరకాల మున్సిపల్ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమా రఘుపతి గౌడ్ తనయుడు ఎన్ఎస్యూఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డికి పెండ్లి శుభలేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, ఏకు రాజు, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అంగనవాడి టీచర్ల శిక్షణ తరగతులు



జయభేరి, పరవాడ:

మండల కేంద్రం అయ్యిన పరవాడలో జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 18వ తేదీ నుంచి ఆరు రోజులు పాటు మండలంలో గల అంగనవాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసాయి. ఈ శిక్షణ కార్యక్రమంలో కోర్సు డైరెక్టురులుగా పరవాడ మండలం విద్యాశాఖ అధికారులు ఎం దివాకర్ రావు, మరియు జి సాయి శైలజ వ్యవహరించారు. అదేవిధంగా శిక్షణా కార్యక్రమం సమన్వయ కర్తగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. అప్పలనాయుడు మరియు రిసోర్స్ పర్సన్స్ గా డి. శ్రీనివాసరావు, జి.సతీష్, జి. శ్రీనివాసరావు,లక్ష్మి, షకీలా లలిత కుమారులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలో గల మూడు నుంచి ఐదు సంవత్సరాల వయసు గల విద్యార్థులకు నైపుణ్యాలను ఏ విధంగా అభివృద్ధిపరిచేటట్లు కృషి చేయాలని బోధన చెయ్యడం జరిగింది.రిసోర్స్ పర్సన్స్ సహకారంతో ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం వివిధ రకాల కృత్యాలతో మండలంలో గల అంగన్వాడీ టీచర్లకు శిక్షణా ఇచ్చారు.

## అందుబాటులోకి అంబర్ పేట ఫ్లైఓవర్



జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:

నగర వాసుల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు మరో ఫ్లై ఓవర్ త్వరలో అందుబాటులోకి రానుంది. శివరాత్రి నుంచి అంబర్పేట ఫ్లైఓవర్నగర వాసులకు అందుబాటులో ఉంటుందని కేంద్ర మంత్రి జి. కిషన్రెడ్డి తెలిపారు. గోల్నాక చర్చ్ నుంచి అంబర్పేట్ వాణి ఫోటో స్టూడియో వరకు ఫ్లైఓవర్ పరిశీలించారు కిషన్ రెడ్డి. అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రితో పాటు రోడ్లు భవనాల శాఖ, నేషనల్ హైవే అధికారులు జీహెచ్ఎంసీ అధికారులు, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, రెవిన్యూ అధికారులు ఉన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు. ‘‘చాదర్ ఘట్నుంచి వరంగల్ కు వెళ్లే జాతీయ రహదారికి గతంలో ఎన్టీఆర్సీఎంగా ఉన్న సమయంలో రోడ్డు వైండింగ్ చేశారు. అంబర్ పేట చే నెంబర్ వద్ద శ్మశాన వాటిక ఉండటంతో రెండు వైపులా రోడ్డు వైండింగ్ కుదరలేదు. నేను అంబర్ పేట ఎమ్మెల్యేగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరాను. ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటుంది. స్థానికులు సైతం నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. ఈ జాతీయ రహదారి నుంచి వెళ్లే వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రజలు కూడా ట్రాఫిక్ కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో నగరంలో అంబర్ పేట్ ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని అడిగినప్పుడు ఆయన వెంటనే అంగీకరించి మంజూరు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ అంబర్ పేట్ ఫ్లైఓవర్ నిర్మాణానికి పూర్తిగా సహకరించి పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే.. భూ సేకరణ అనేది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుంది. కనుక తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చి మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి కేంద్రానికి సహకరించాలి. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా భూసేకరణకు స్థలం నేషనల్ హైవే అథారిటి కి అప్పగించలేదు. దాన్ని త్వరగా అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి.జీహెచ్ఎంసీ , నేషనల్ హైవే అధికారులతో ఇటీవల ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాను. అంబర్ పేట్ ఫ్లైఓవర్ కింద రోడ్డు వేయడంతోపాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని అధికారులను నేను సూచించాను.ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని అధికారులు చెప్పారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్ ను పైనుంచి పంపి.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని వారికి సూచించాను. కనుక మిగిలిన 6 చోట్ల కూడా కాంగ్రెస్ ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటి (కి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తామని’ కిషన్ రెడ్డి వెల్లడించారు.ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి వాహనాలను అనుమతించి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను కిషన్ రెడ్డి ఆదేశించారు. ఈ అంబర్ పేట్ ఫ్లైఓవర్కు సంబంధించి గతంలో అప్పటి సీఎం కేసీఆర్ కు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి పలు లేఖలు ఆయన రాశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిన 6 చోట్ల భూసేకరణను చేపట్టాలని కిషన్ రెడ్డి కోరారు. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేయగా, ఏండ్ల తరబడి నెలకొన్న ట్రాఫిక్ కష్టాలకు ఈ శివరాత్రితో కొంత ఉపశమనం లభిస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# గంట యోగ జీవితకాల ఆరోగ్యకర జీవితం

■ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

■ యోగా ద్వారా మానసిక శారీరక దారుధ్యాన్ని పెంచుకోవచ్చు



నిత్యం యోగా చేయడం వల్ల మానసిక శారీరక దారుధ్యాన్ని పెంచుకోవచ్చు అని గుల్మోహర్ పార్క్ లో నిర్వహించిన ఏడవ పతాంజలి ఉచిత యోగ వార్షికోత్సవ దినం సందర్భంగా కాలనీ అధ్యక్షులు షేక్ కాసిం ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు తెలియజేశారు. యోగ వల్ల ఏకాగ్రత పెరుగుతుందని అందరూ ప్రతిరోజు ఒక గంట యోగాకి కేటాయించాలని కోరారు. రోగం వచ్చాక నయం చేసుకోవడం కంటే ముందే నిరోధించుకోవాలని నిత్యం యోగా చేయడం వలన బిపి షుగర్, క్యాన్సర్ వంటి దీర్యకాలిక వ్యాధులను నియంత్రించుకోవచ్చని యోగ గురూజీ నూనె సురేందర్ పటేల్ తెలియజేశారు.



ఏడు సంవత్సరాల నుండి గుల్మోహర్ పార్కులో నిత్యం ప్రతిరోజు ఉదయం 6 నుండి 7 గంటల వరకు యోగా తరగతులు జరుగుతున్నాయి. అందరికీ యోగా పైన అవగాహన రావాలని యోగా తరగతులకు హాజరుకావాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యోగా గురూజీ గారెల వెంకటేష్ తెలియజేశారు.

సీనియర్ సభ్యులు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీభేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఉచిత యోగ మనకు అందుబాటులో ఉండటం మన అదృష్టమని అన్నారు. ఈ సదుపాయాన్ని అందరూ వినియోగించుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. హాస్పిటల్లో అధిక బిల్లులు చెల్లించడం కన్నా ఒక గంట టైం కేటాయించి ఉచిత యోగ నేర్చుకోవడం ఉత్తమం ఆరోగ్యకరం అని అన్నారు. మనిషికి ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. నెల అంత కష్టపడి సంపాదించిన సంపదనంత హాస్పిటల్ బిల్లులా కట్టే కంటే ఈ ఉరుకుల పరుగుల జీవితంలో మనది కాదనుకొని ఒక గంట యోగాకు కేటాయిస్తే కుటుంబం మొత్తం హాయిగా జీవించేయొచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్షికోత్సవంలో పాల్గొన్న వారిలో ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, సీనియర్ సభ్యులు అన్నపూర్ణ, అమృత, లక్ష్మి, ఉదయ్ కుమారి, శశి, వసుంధర, పుష్ప, పద్మ, రాధ, భార్గవి, రాజనాల రాజేంద్రప్రసాద్ తెలంగాణ ఏపీ సినిమా డిస్ట్రిబూటర్ సెక్టార్ సెక్రెటరీ సినిమా ప్రొడ్యూసర్, దీప, రవికాంత్, నాగేష్ నాయక్ ధనలక్ష్మి, కీమ్చంద్, శ్రీశైలం,సురేష్, శ్రీరామ్, ప్రసాద్ జూనియర్, సాయినాథ్, భీమేష్ రెడ్డి, సద్గుణ, రాజు, సదానంద్, సత్యనారాయణ, స్వప్న, కళ్యాణి, వరప్రసాద్ రెడ్డి, శ్రీహరి, గణేష్, అజయ్ యాదవ్, 60 మంది సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

■ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి

జయభేరి, కాప్రా :



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఇంద్ర నగర్ కాలనీలో సుమారు 46 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఈ యొక్క సిసి రోడ్ పీర్లకోట నుండి బాక్స్ రేట్ వరకు ఉన్న నాలుగు లైన్లలో ఉంటున్న అలాగే ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని, డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకి, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకి, కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇనస్పెక్టర్ చారి, నాయకులు వంజలి ప్రవీణ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ ముదిరాజ్ దుర్గారెడ్డి, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, శశి రాజ్, మహేష్, గణేష్, రామకృష్ణ, చారి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. ఏడవ వార్షికోత్సవం ఉచిత పతాంజలి యోగా శిక్షకుల ఆధ్వర్యంలో యోగ గురువులకు సన్మానం. నూనె సురేందర్ గురూజీ మరియు గారెల వెంకటేష్ ముదిరాజ్ గురువుగారికి ఘన సన్మానం షేక్ ఖాసిం మరియు ఆనంద్ రావు, భేరి రామచందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని అంజిరెడ్డి గెలుపు ఖాయం

■ అంజిరెడ్డి పట్టభద్రుల కోసం ప్రశ్నించే గొంతుక

■ ఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా 30 ఏళ్లుగా ప్రజా సేవ

■ గజ్వేల్ బిజెపి సీనియర్ నాయకుడు నరసింహ ముదిరాజ్

జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 25 :



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని గజ్వేల్ బిజెపి సీనియర్ నాయకుడు నరసింహ ముదిరాజ్ అన్నారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల పట్టభద్రుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 27న తెలంగాణ లో జరగనున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డినీ గెలిపించాలని అన్నారు. వారు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా 30 ఏళ్లుగా ప్రజా సేవ చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే గ్రాడ్యుయేట్లకి విద్య, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగాలకు అవకాశాల కల్పన, నిరుద్యోగ నిర్మూలనాకు ప్రాధాన్యం, స్వయం ఉపాధి, గ్రాడ్యుయేట్ల సంక్షేమ భద్రతకు పెద్దపీట కల్పిస్తారని అన్నారు. ఉద్యోగుల హక్కులకై పోరాటం, న్యాయవాదుల సంక్షేమానికి కృషి, వైద్య రంగ అభివృద్ధికి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. పట్టభద్రుల కోసం ప్రశ్నించే గొంతుకగా నిలబడుతారని తెలిపారు. గ్రాడ్యుయేట్ లందరూ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సందిరి రాజు, శివలింగు వినోద, షిర్లా స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి

జయభేరి, పరకాల ఫిబ్రవరి 25:

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ తో కలిసి, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం కమలాపూర్ మండలం గూడూరు, కమలాపూర్, ఉప్పల్ గ్రామాలలో ఇల్లందకుంట మండలం మర్రిపల్లిగూడెం, మల్యాల, లక్ష్మాజీపేట, కనగర్తి గ్రామాలలో జమ్మికుంట మండలం మడిపల్లి జమ్మికుంటలలో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాలలో 50 ఓట్ల బాధ్యులతో సమావేశమై గ్రాడ్యుయేట్ ఓటర్లతో మమేకమైన తీరు లోకల్ నాన్ లో, పార్టీల వారీగా బలబలాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రచార నిర్వహిస్తున్న తీరును కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఉట్కూరి గెలుపు కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై వారు పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు.





## ఉచిత చికెన్ & ఎగ్ మేళాకు అనూహ్య స్పందన

జయభేరి, అనకాపల్లి:

రాష్ట్రములో కోడి మరియు గుడ్ల భద్రత గురించి వినియోగదారులకు భరోసా ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్‌లోని పౌల్ట్రీ కంపెనీలు ఉచిత చికెన్ మేళాలను నిర్వహిస్తున్నాయి. బర్డ్ ఫ్లూ వ్యాప్తి తర్వాత చికెన్ ధరలు కిలోకు రూ.250 నుండి రూ.100కి పడిపోయాయి. ఈ కార్యక్రమాలు ప్రజలకు అపోహలను నివారించడానికి ఉచితంగా చికెన్ మరియు గుడ్లను అందిస్తున్నాయి. ప్రజలలో ఉన్న అపోహలు మరియు అనుమానాలను తొలగించడానికి జిల్లా కేంద్రం అయ్యిన అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఉచిత చికెన్ మేళా కి ప్రజలు నుంచి విశేష స్పందన కనపడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా కలక్టర్ విజయ్ కృష్ణన్ పాల్గొని కోళ్ల నుండి మానవులకు బర్డ్ ఫ్లూ సంక్రమించదని వైద్యులు ఇప్పటికే చెప్పారు అని దీన్ని ప్రజలు గుర్తుగా ఉంచుకోవాలని వినియోగదారులకు భరోసా ఇవ్వడానికి పౌల్ట్రీ కంపెనీలు,రైతులు,ప్రభుత్వం కలిసి చేస్తున్న చేస్తున్న ఈ ప్రయత్నాలు అందరు సహకారం అందిస్తూ కోడి మరియు గుడ్లకు డిమాండ్‌ను పునరుద్ధరించడంలో సహాయపడతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు తరువాత ఉచిత చికెన్ ఎగ్ మేళాను ప్రారంభించారు.

## గొడవలకు, బూతులకు వైసిపి సభ్యులు కేరాఫ్ అడ్రస్

■ వాళ్లు చేసిన గొడవకు తాము క్షమాపణ చెప్తున్నాము


■ ఎపి ఉప ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



జయభేరి, అమరావతి, ఫిబ్రవరి 25:

అసెంబ్లీలో వైసిపి సభ్యులు గొడవ చేశారని.. వాళ్లు చేసిన గొడవకు తాము క్షమాపణ చెప్తున్నామని ఎపి ఉప ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. గొడవలకు, బూతులకు వైసిపి సభ్యులు కేరాఫ్ అడ్రస్ అయ్యారని పవన్ దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు అని ఆయన ఎద్దేవా చేశారు.న్యాయమూర్తులపైనే వైసిపి నేతలు అసభ్యకరమైన పోస్టులు పెట్టారని అన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. వైసిపి నేతల్లో ఇంకా మార్పు లేదని పేర్కొన్నారు. వైసిపి హయాంలో అభివృద్ధి కుంటుపడిందని.. అంతేకాక అడ్డగోలుగా దోపిడి చేశారని మండిపడ్డారు. 77 ఎకరాల అటవీ భూమిని పెద్దిరెడ్డి కబ్జా చేశారని ఆరోపించారు. గ్రామీణ నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందని.. అలాంటి ప్రభుత్వం మళ్లీ వస్తే.. పరిస్థితేంటి అని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అనేది ఆంధ్రుల సెంటిమెంట్ అని.. దాని ప్రైవేటీకరణను ఆపామని పవన్ గుర్తు చేశారు.

"అద్భుతమైన శివుని రేయి" మహాశివరాత్రి అనేది భారతదేశ ఆధ్యాత్మికతలో ఎంతో ప్రముఖమైంది. ఈ రాత్రి ఎందుకు అంత ప్రముఖమైందో ఇంకా దానిని ఎలా ఉపయోగించుకోవాలనే విషయాన్నీ సద్గురు వివరిస్తున్నారు. ఒకప్పుడు భారత సంస్కృతిలో సంవత్సరానికి 365 పండుగలు ఉండేవి. ఒకరకంగా చెప్పాలంటే ప్రతీరోజూ వేడుక చేసుకోవటానికి వారికొక సాకు అవసరమయ్యేది. ఈ 365 పండుగలు వేర్వేరు కారణాలకి ఇంకా జీవితంలోని వేర్వేరు ప్రయోజనాల కోసం సూచించబడ్డాయి. వారు వివిధ చారిత్రక సంఘటనలు, విజయాలుకు సూచనగా లేదా విత్తనాలు నాటడం ఇంకా పంటకోత వంటి జీవితంలో కొన్ని సందర్భాలను వేడుకగా జరుపుకునేవారు.



> Mahashivratri is of great significance for all those who aspire for the Ultimate. May this night become an exuberant awakening for you.
> ——Sadhguru

Picture of Adiyogi during Mahashivaratri

# "అధ్భుతమైన శివుని రేయి"
# మహాశివరాత్రి

ప్రతీ సందర్భానికి ఒక పండుగ ఉండేది. కానీ మహాశివరాత్రికి మాత్రం ఒక ప్రత్యేక విశిష్టత ఉంది. ప్రతీ చాంద్రమాన మాసం లోని 14వ రోజు లేదా అమావాస్యకు ముందు రోజుని శివరాత్రి అంటారు. పంచాంగ సంవత్సరంలో వచ్చే పన్నెండు శివ రాత్రులలో ఫిబ్రవరి – మార్చ్ లలో వచ్చేదానికి ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. ఈ రాత్రి, భూమి ఉత్తర అర్ధగోళం ఎటువంటి స్థితిలో ఉంటుందంటే, మనిషిలోని శక్తి సహజంగానే ఉప్పొంగుతుంది. ఈ రోజున ప్రకృతి మిమల్ని ఆధ్యాత్మిక శిఖరానికి నెడుతుంది. దీనిని ఉపయోగించుకోవడానికే, ఈ సంస్కృతిలో రాత్రంతా జరిపే ఈ పండుగను నెలకొల్పారు. మనం తెల్లవార్లూ జాగారం చేసి మన వెన్నెముకను నిటారుగా ఉంచడం ద్వారా ఇలా శక్తులు సహజంగా పైకి ఎగసి పడడానికి సహకరించవచ్చు.

ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి మహా శివరాత్రి ఎంతో ప్రముఖమైనది. కుటుంబ పరిస్థితులలో ఉన్నవారికి, ప్రపంచంలో గాఢమైన ఆకాంక్ష ఉన్నవారికి కూడా మహా శివరాత్రి ఎంతో ఆవశ్యకం. కుటుంబ పరిస్థితులలో నివసించేవారు, మహా శివరాత్రిని శివుని పెళ్లిరోజుగా చూస్తారు. ప్రాపంచిక లక్ష్యాలతో ఉన్నవారు, ఈ రోజును శివుడు తన శత్రువులందరినీ జయించిన రోజుగా చూస్తారు. కానీ సన్యాసులకు మాత్రం ఈ రోజు ఆయన కైలాష పర్వతంతో ఒకటయిన రోజు. ఆయన పరిపూర్ణ నిశ్చలత్వంతో, పర్వతంలా అయిపోయాడు. కానీ యోగ సంప్రదాయంలో శివుణ్ణి దేవుడిగా భావించరు, యోగ శాస్త్రానికి మూలకారకుడైన ఆదియోగి లేదా ఆదిగురువుగా చూస్తారు. ధ్యానంలో ఎన్నో వేల సంవత్సరాలు ఉన్న తరువాత ఒకరోజు ఆయన పూర్తిగా నిశ్చలుడయ్యాడు. ఆ రోజే మహా శివరాత్రి. ఆయనలోని అన్ని కదలికలు ఆగిపోయి సంపూర్ణంగా నిశ్చలుడయ్యాడు. అందుకనే మహాశివరాత్రిని సన్యాసులు నిశ్చలత్వానికి ప్రతీకమైన రాత్రిగా చూస్తారు. ఇతిహాసాలను పక్కన పెడితే, ఈ రోజు ఇంకా రాత్రికి యోగ సాంప్రదాయంలో ఇంత ప్రాముఖ్యత ,

ఆధ్యాత్మిక సాధకునికి ఇది కల్పించే అవకాశాలు వలన వచ్చిందే. ఆధునిక విజ్ఞాన శాస్త్రం ఎన్నో దశల అధ్యయనం తరువాత ఈరోజున మీకు ఏమని నిరూపిస్తున్నారంటే – మీకు జీవంగా తెలిసిన ప్రతీదీ, మీకు తెలిసిన ప్రతీ పదార్థం ఇంకా ఉనికి, మీకు తెలిసిన జగత్తు ఇంకా పాలపుంతలు, ఇవన్నీ కూడా కేవలం ఒకే శక్తి వివిధ లక్షల రూపాల వ్యక్తీకరణ అని... ఈ శాస్త్రీయ వాస్తవం ప్రతి యోగిలో ఒక అనుభవపూర్వక వాస్తవికత.

"యోగి" అనే పదానికి అర్థం ఈ ఉనికి యొక్క ఏకత్వాన్ని గ్రహించినవాడని. నేను "యోగ" అన్నప్పుడు, దానర్థం నేనేదో ఒక అభ్యాసమో లేక పద్ధతి గురించో మాట్లాడటంలేదు. అవ్యవస్థలో ఉన్న ఏకత్వం గురించి తెలుసుకోవాలనే అన్ని కోరికలు, ఈ ఉనికిలో ఉన్న ఏకత్వాన్ని గురుంచి తెలుసుకోవాలనే వాంఛలు ఉంటే – అదే యోగ. దీనిని అనుభవపూర్వకంగా అనుభవించడానికి మహాశివరాత్రి ఓ అవకాశాన్ని అందిస్తుంది.


## మహాశివరాత్రి అంటే

భారతదేశ ఆధ్యాత్మికతపు క్యాలెండర్‌లో "అద్భుతమైన శివుని రేయి"గా చెప్పకొనే మహాశివరాత్రి అత్యంత ముఖ్యమైన పండుగ. ప్రతీ చాంద్రమాన మాసం లోని 14వ రోజు లేదా అమావాస్యకు ముందు రోజుని శివరాత్రి అంటారు. పంచాంగ సంవత్సరంలో వచ్చే పన్నెండు శివరాత్రులలో ఫిబ్రవరి – మార్చ్ లలో వచ్చేదానికి ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. ఈ రాత్రి, భూమి ఉత్తర అర్ధగోళం ఎటువంటి స్థితిలో ఉంటుందంటే, మనిషిలోని శక్తి సహజంగానే ఉప్పొంగుతుంది. ఈ రోజున ప్రకృతి మిమల్ని ఆధ్యాత్మిక శిఖరానికి నెడుతుంది. దీనిని ఉపయోగించు కోవడానికే, ఈ సంస్కృతిలో రాత్రంతా జరిపే ఈ పండుగను నెలకొల్పారు. మనం తెల్లవార్లూ జాగారం చేసి మన వెన్నెముకను నిటారుగా ఉంచడం ద్వారా ఇలా శక్తులు సహజంగా పైకి ఎగసి పడడానికి సహకరించవచ్చు.

## మహాశివరాత్రి ప్రాముఖ్యత

ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి మహా శివరాత్రి ఎంతో ప్రముఖమైనది. కుటుంబ పరిస్థితులలో ఉన్నవారికి, ప్రపంచంలో గాఢమైన ఆకాంక్ష ఉన్నవారికి కూడా మహాశివరాత్రి ఎంతో ఆవశ్యకం. కుటుంబ పరిస్థితులలో నివసించేవారు, మహా శివరాత్రిని శివుని పెళ్లిరోజుగా చూస్తారు. ప్రాపంచిక లక్ష్యాలతో ఉన్నవారు, ఈ రోజును శివుడు తన శత్రువులందరినీ జయించిన రోజుగా చూస్తారు. కానీ సన్యాసులకు మాత్రం ఈ రోజు ఆయన కైలాష పర్వతంతో ఒకటయిన రోజు. ఆయన పరిపూర్ణ నిశ్చలత్వంతో, పర్వతంలా అయిపోయాడు. కానీ యోగ సంప్రదాయంలో శివుణ్ణి దేవుడిగా భావించరు, యోగ శాస్త్రానికి మూలకారకుడైన ఆదియోగి లేదా ఆదిగురువుగా చూస్తారు. ధ్యానంలో ఎన్నో వేల సంవత్సరాలు ఉన్న తరువాత ఒకరోజు ఆయన పూర్తిగా నిశ్చలుడయ్యాడు. ఆ రోజే మహాశివరాత్రి. ఆయనలోని అన్ని కదలికలు ఆగిపోయి సంపూర్ణంగా నిశ్చలుడయ్యాడు. అందుకనే మహాశివరాత్రిని సన్యాసులు నిశ్చలత్వానికి ప్రతీకమైన రాత్రిగా చూస్తారు.





## మహా శివరాత్రి చరిత్ర

పురాణాల ప్రకారం, శివుడికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. శివుని ఆదేశం లేనిదే చీమైన కుట్టదని పండితులు చెబుతుంటారు. అలాంటి గొప్ప ప్రాధాన్యత ఉన్న ఈశ్వరుని జీవన విధానం నుంచి మనం కొన్ని విషయాలను కచ్చితంగా నేర్చుకోవాలి. మహా శివరాత్రి పండుగకు సంబంధించిన అనేక ఇతిహాసాలు, పురాణాలు, కథలు ఉన్నాయి. మహా శివరాత్రి పండుగ శివుడు, పార్వతి దేవి వివాహం జరిగిన పవిత్ర రాత్రిని సూచిస్తుంది. చాలా సంవత్సరాలు ధ్యానం, తపస్సు చేసిన తరువాత, మహా శివరాత్రి రోజున, శివుడు పార్వతిని తన దైవిక భార్యగా స్వీకరించాడు. మరొక కథ ప్రకారం, శివుడు తాండవ నృత్యం చేసిన రాత్రి ఇది. ఈ రాత్రి శివుడు తాండవ నృత్యాన్ని ప్రదర్శించాడని నమ్ముతారు. అందువల్ల, భక్తులు రాత్రంతా ప్రార్థనలు, పూజలు, మంత్రాలు జపిస్తూ శివుడిని పూజిస్తారు. మహా శివరాత్రికి సంబంధించిన మరొక కథ ప్రకారం, ఈ రోజున, శివుడు సముద్ర మథనం నుండి వచ్చిన హాలాహల విషాన్ని సేవించాడు. ఈ విషం మొత్తం విశ్వాన్నే నాశనం చేసే శక్తిని కలిగి ఉంది. శివుడు ఆ విషాన్ని స్వయంగా సేవించి విశ్వాన్ని రక్షించాడని 'నీలకంఠ' అని పిలుస్తారు.

శివయ్య జీవన విధానంలోని ధ్యానం, కోరికల్ని నియంత్రించుకోవడం, ఒత్తిడిని ఎలా అధిగమించడం, ప్రతిభను పెంచుకోవడం ఇలా అనేక అంశాలను శివయ్య నుంచి నేర్చుకోవచ్చు. అంతేకాదు చిన్నారులకు శివయ్య జీవన విధానం గురించి వివరించి వారి వ్యక్తిత్వాన్ని కూడా మెరుగుపరిచేలా చేయొచ్చు. ఈ నేపథ్యంలో మహా శివరాత్రి సందర్భంగా శివుని గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుని.. శివయ్య నుంచి ఏయే విషయాలను నేర్చుకోవాలనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..

## ధ్యానంతో విజయం..

శివయ్య ఎక్కువ సమయం ధ్యానంలో ఉంటాడు. తను ధ్యానంలో మునిగిపోవడం వల్లే ఎల్లప్పుడూ ప్రశాంతంగా ఉంటాడు. తన మనసు సైతం శాంతంగా ఉండటం వల్ల తన ఏకాగ్రత పెరుగుతుంది. అందుకే చిన్నారులకు ధ్యానం చేయడం నేర్పిస్తే వారు కూడా ఒత్తిడిని జయించి అన్ని రంగాల్లో విజయం సాధిస్తారు.

## బ్రహ్మ స్వరూపం..

పరమేశ్వరుని చేతిలో ఉండే త్రిశూలం సత్వ, రజ, తమో గుణాలకు ప్రతీకగా భావిస్తారు. ఇవి భూత, వర్తమానం, భవిష్యత్తు కాలాలను సూచిస్తాయి. ఈ త్రిశూలం సృష్టికి వ్యతిరేకంగా ప్రవర్తించే వారిని సంహరిస్తుంది. మరో చేతిలో ఉండే ఢమరుకం శబ్దం బ్రహ్మ స్వరూపంగా పరిగణిస్తారు. అలాగే శివయ్య తలపై ఉండే చంద్రుడు మనో నిగ్రహానికి, తలలో ఉండే గంగాదేవి శాశ్వతం అనేదానికి ప్రతీకగా పరిగణిస్తారు. అలాగే స్త్రీ, పురుషులిద్దరూ సమానమని శివయ్య అర్ధనారీశ్వర రూపం ద్వారద తెలుసుకోవచ్చు.

## కోరికల నియంత్రణ..

శివయ్య అందరి కంటే భిన్నంగా ఉంటాడు. ఇతర దేవుళ్ల మాదిరిగా బంగారం, ఇతర ఆభరణాలను ధరించడు. దిగంబర రూపంలో, పులి చర్మాన్ని మాత్రమే కప్పుకుంటాడు. దీని నుంచి మనం అవసరాలు, కోరికల మధ్య తేడాను గుర్తించాలి. ఎక్కువ కోరికలు ప్రశాంతతను దూరం చేస్తాయని గమనించాలి.

## నటరాజ స్వామిగా..

శివుడు తాండవం ఆడే సమయంలో నటరాజుగా మారిపోతాడు. ఈ సమయంలో తన శక్తిని ప్రదర్శిస్తాడు. దీని నుంచి మనం భావోద్వేగాలను సంగీతం, పెయింటింగ్, క్రీడల ద్వారా బయటపెట్టాలని గుర్తుంచుకోవాలి.

## జాలి, దయ..

శివుడికి జాలి, దయ, కరుణ మానవత్వం కూడా చాలా ఎక్కువ. ఎంతలా అంటే తనను కొలిచే వారిలో అసరులు ఉన్న వారిపై దయతో ఉంటాడు. అందుకే మనం కూడా ఇతరుల విషయంలో మానవత్వం చూపాలి. ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను పంచడం నేర్చుకోవాలి. అయితే నిజాయితీగా ఉండాలి. అన్ని సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి.

## మహా శివరాత్రి పూజా విధానం

- ఈ రోజున భక్తులు ఉదయాన్నే నిద్రలేచి స్నానం చేసి, తమను తాము శుభ్రపరచుకుని, శుభ్రమైన బట్టలు ధరించాలి.
- ఇంట్లో దేవుని గదిలో శివుని విగ్రహం, శివలింగం లేదా ఫోటోను ప్రతిష్ఠించాలి. తేనె, పాలు, నీళ్లు, తమలపాకులు నైవేద్యం పెట్టండి.
- మీరు ఇంట్లో శివుడిని పూజించలేకపోతే, సమీపంలోని శివాలయాలను సందర్శించి శివుడిని పూజించాలి.
- ఈ రోజంతా శివ నామ, శివ స్తోత్ర, ఓం నమః శివాయ మంత్రాలు, ఇతర శివ మంత్రాలను జపించాలి.
- భక్తులు శివ పూజ చేసే ముందు లేదా ఆలయాన్ని సందర్శించే ముందు స్నానం చేయాలి. పూజ సాధారణంగా రాత్రిపూట జరుగుతుంది.
- ఈ రోజు ఉపవాసం పాటించేవారు మరుసటి రోజు ఉదయం స్నానం చేసిన తర్వాత ఉపవాసం ముగించుకుంటారు.
- భక్తులు సూర్యోదయం మధ్య చతుర్దశి తిథి ముగిసేలోపు తమ ఉపవాసాన్ని ముగించాలి.
- భక్తులు రాత్రికి ఒకటి లేదా నాలుగు సార్లు శివరాత్రి పూజ చేయవచ్చు. రాత్రిని నాలుగు ప్రహారాలుగా విభజించి నాలుగు సార్లు పూజ చేయవచ్చు.
- మహా శివరాత్రి నాడు ఉపవాసం ఎలా ఆచరించాలి?
- నీరు లేకుండా ఉపవాసం ఉండటం లేదా పండ్లు తినడం లేదా రోజంతా సాత్విక ఆహారం తీసుకోవడం ద్వారా ఉపవాసం చేయవచ్చు. అయితే, నిర్జల ఉపవాసానికి ఎక్కువ ప్రాముఖ్యత ఉంది.
- శివాలయాలను సందర్శించి రుద్రాభిషేకం చేయండి
- శివ మంత్రాలను పఠించండి. "ఓం నమః శివాయ" జపించండి.
- రాత్రి జాగరణ చేసి 4 సార్లు శివ పూజ చేయండి.
- మరుసటి రోజు ఉదయం ప్రార్థన చేసిన తర్వాత ఉపవాసం ముగించండి.





# పఠాన్2 కోసం..

బాలీవుడ్‌లో హిట్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు షారుఖ్‌ఖాన్, దీపికాపడుకోన్. వీరిద్దరి కలయిలో వచ్చిన 'పఠాన్' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇప్పుడీ చిత్రానికి సీక్వెల్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారు నిర్మాత ఆదిత్య చోప్రా. యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కనున్న ఈ సీక్వెల్ కోసం స్క్రిప్ట్ సిద్ధమవుతున్నదని, ఇందులో కూడా దీపికా పడుకోన్ కథానాయికగా నటిస్తుందని ఆదిత్యచోప్రా తెలిపారు. 'వచ్చే ఏడాది ఈ సినిమాను సెట్స్‌మీదకు తీసుకొస్తాం. ఇంకా దర్శకుడెవరో నిర్ణయించలేదు. 'పఠాన్' కథకు కొన సాగింపుగా రానున్న ఈ సీక్వెల్‌లో చాలా సర్‌ప్రైజ్‌లుంటాయి' అని ఆదిత్య చోప్రా వెల్లడించారు. 'పఠాన్' సినిమా దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ ఇతర ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉండటం వల్ల సీక్వెల్ కోసం మరో దర్శకుడ్ని అన్వేషిస్తున్నారని సమాచారం. ప్రస్తుతం షారుఖ్‌ఖాన్ 'కింగ్' చిత్రంలో నటిస్తున్నారు. వచ్చే ఏడాది రిలీజ్ కానుంది.

# ఇంతకంటే చెప్పొద్దు!



దక్షిణభారత సినిమా అభివృద్ధి, ప్రపంచ మార్కెట్‌పై దాని ప్రభావం.. అనే అంశంపై చర్చించేందుకు ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు విశ్వ నటుడు కమల్‌హాసన్, త్రిష, తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయ నిధి స్టాలిన్. ఫిల్మ్ మేకింగ్, డిజిటల్ ప్రవర్తన, కథ చెప్పడం, ఆధునిక యుగంలో వినోదం, వ్యాపార విధానాలు.. తదితర అంశాలపై ఈ కార్యక్రమంలో చర్చించారు. చర్చాగోష్టి అనంతరం ఏర్పాటు చేసిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో కమల్‌కి ప్రేక్షకుల నుంచి ప్రశ్నలెదురయ్యాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'థగ్‌లైఫ్' సినిమా గురించి ప్రశ్నించగా, 'ఆ సినిమాలో రంగరాజ్ శక్తివేల్ నాయగర్ అనే గజదొంగ పాత్రలో నటించాను. మంచి, చెడు మిశ్రమం ఆ పాత్ర. అసలు రంగరాజ్ శక్తివేల్ ధృక్పథం ఏంటన్నదానిపైనే కథ అంతా ఆధారపడి ఉంటుంది. ఇంతకంటే ఎక్కువ ఓపెనైతే మణిరత్నం నన్ను క్వశ్చన్ చేస్తాడు. అందుకే.. ఈ సమాధానాన్ని ఇక్కడితో ఎడిట్ చేస్తున్నా. ఈ ఎడిటింగ్ ప్రక్రియ కాస్త ఇబ్బందిగానే ఉంది.' అంటూ చమత్కరించారు కమల్. లొకేషనంతా నవ్వులతో నిండిపోయాయి.



# ఎన్టీఆర్ సినిమాలో ఛాన్స్ ?

బాలీవుడ్ గ్లామర్‌క్వీన్ ఊర్వశి రౌతేలా ప్రత్యేక గీతాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైంది. ఇటీవల 'డాకు మహారాజ్' సినిమాలో కూడా ఓ హుషారైన పాటలో నర్తించింది. ఇప్పటివరకు గ్లామర్ నాయికగానే తెలుగు ప్రేక్షకుల్లో ముద్రపడిపోయిన ఈ భామ పర్‌ఫార్మెన్స్ ప్రధానమైన పాత్రలపై దృష్టిపెడుతున్నదట. ఈ నేపథ్యంలో ఆమె ఎన్టీఆర్‌ప్రశాంత్‌నీల్ సినిమాలో కీలక పాత్రను పోషించే అవకాశం దక్కించుకుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఈ సినిమా హైదరాబాద్‌లో ప్రారంభమైంది. భారీ యాక్షన్ ఘట్టాలను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో కథానుగుణంగా పవర్‌ఫుల్ ఫీమేల్ రోల్ ఉం దట. ఈ పాత్ర లో ఊర్వశీ రౌతేలాను ఎంపిక చేశారని సమాచా రం. ఈ వార్త నిజమైతే ఊర్వశి రైతేలాకు కెరీర్ పరంగా మంచి బ్రేక్ దొరికినట్లేనని ఫిల్మ్ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. త్వరలో ఈ సినిమా షూట్‌లో ఊర్వశి జాయిన్ అయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఎన్టీఆర్‌ప్రశాంత్‌నీల్ చిత్రానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# పల్లెటూరి అమ్మాయి పాత్రలో..

గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా తథాస్తు క్రియేషన్స్ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నది. శివ వర ప్రసాద్ దర్శకుడు. తాటి బాలకృష్ణ నిర్మాత. ఈ సినిమా ద్వారా భైరవి తెలుగు తెరకు కథానాయికగా పరిచయమవుతున్నది. ఇందులో ఆమె పల్లెటూరి అమ్మాయి పాత్రలో నటిస్తున్నది.
రొమాంటిక్ కామెడీ చిత్రమిదని, పల్లెటూరి అమ్మాయి పాత్రలో భైరవి చక్కగా ఒదిగిపోయిందని, ఆమె నటనకు మంచి ప్రశంసలు లభిస్తాయనే నమ్మకం ఉందని నిర్మాత తెలిపారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని, త్వరలో టైటిల్, రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. రఘుబాబు, పృథ్వీ, ప్రభావతి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: యశ్వంత్.








# ఓటీటీలోకి వచ్చే సినిమాలివే.!

గతవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన రామం రాఘవం, బాపు సినిమాలతో పాటు డ్రాగన్, జాబిలమ్మా నీకు అంత కోపమా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ప్రస్తుతం సందడి చేస్తున్నాయి. ఇవే కాకుండా నాగ చైతన్య తండేల్‌తో పాటు ఛావా చిత్రాలు కూడా రాణిస్తున్నాయి. అయితే అయితే ఈ వారం ఏఏ సినిమాలు, థియేటర్‌కి రానున్నాయి ఏ సినిమాలు ఓటీటీలోకి వస్తున్నాయి అనేది చూసుకుంటే.? నటుడు సందీప్ కిషన్, రీతు వర్మ జంటగా నటిస్తున్న తాజా చిత్రం మజాకా. ఈ సినిమాకు మాస్ మహారాజ రవితేజతో ధమాకా వంటి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు త్రినాధరావు తెరకెక్కిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే టీజర్‌తో పాటు ట్రైలర్‌ను విడుదల చేయగా మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇదిలావుంటే మహాశివ రాత్రి కానుకగా ఈ సినిమా ఫిబ్రవరి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. లవ్ & కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. ఈ చిత్రంలో రావు రమేశ్, 'మన్మథుడు' ఫేమ్ అన్షు కీలక పాత్రలను పోషిస్తున్నారు.

**శబ్దం**

తమిళ నటుడు ఆది పినిశెట్టి, కోలీవుడ్ దర్శకుడు అరివళగన్, మ్యూజిక్ డైరెక్టర్ థమన్ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'శబ్దం'. 15 ఏండ్ల క్రితం వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం ఈరం (తెలుగులో 'వైశాలి') తర్వాల మళ్లీ ఈ ముగ్గురి కాంబోలో 'శబ్దం' సినిమా రాబోతుంది. ఈ సినిమాలో లక్ష్మీ మీనన్ కథనాయికగా నటిస్తుండగా.. 7G ఫిల్మ్స్ సివా & ఆల్ఫా ఫ్రేమ్స్ బ్యానర్‌లపై అరివళగన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. శబ్దం సినిమా కథ విషయానికి వస్తే.. హారర్ - థ్రిల్లర్‌గా రాబోతుంది. ఇందులో శబ్దాలు (సౌండ్) కథలో కీలక పాత్ర పోషించనుండగా.. ఆది పినిశెట్టి ఇందులో ఒక పారానార్మల్ ఇన్వెస్టిగేటర్ పాత్రలో కనిపించనున్నాడు. అతడు శబ్దాలకు అతీంద్రియ శక్తులతో ఉన్న సంబంధం ఏంటి అనే రహస్యాన్ని ఛేదించే ప్రయత్నం చేస్తాడు. ఇక ఇందులో కథానాయికగా నటిస్తున్న లక్ష్మీ మీనన్ పాత్ర ఒక వింతైన శబ్దాల అనుభవంతో బాధపడుతూ, ఆ రహస్యానికి కేంద్ర బిందువుగా ఉంటుంది.

**అగాథియా**

జీవా, అర్జున్ సర్జా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'అగాథియా'. గీత రచయిత పా.విజయ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఐసరి గణేష్ నిర్మాత. రాశీఖన్నా కథానాయిక. ఈ చిత్రం కూడా ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. మార్వెల్ సినిమాల తరహాలో ఓ సరికొత్త ప్రపంచంలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్లే చిత్రమిదని, మన సంస్కృతి, మానవ సంబంధాలు ప్రధానంగా కథ నడుస్తుందని, ఫాంటసీ హారర్ థ్రిల్లర్‌గా మెప్పిస్తుందని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి యువన్‌శంకర్ రాజా సంగీతాన్నందిస్తున్నారు.

**తకిట తదిమి తందాన**

యువ నటులు ఘన ఆదిత్య, ప్రియ జంటగా నటిస్తున్న చిత్రం 'తకిట తదిమి తందాన'. రాజ్ లోహిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎల్లో మాంగో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై చందన్ కుమార్ కొప్పుల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 27న ప్రేక్షకుల ముందుకురానుంది. అందమైన ప్రేమకథా చిత్రమిదని, వినోదప్రధానంగా ఆకట్టుకుంటుందని చిత్రబృందం పేర్కొంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com